క్లుప్తంగా

ఎక్సైజ్ అధికారుల తనిఖీ



రాజంపేట: మండలంలోని షేర్‌శంకర్ తండా, లేతమామిడి తండా, గుడి తండాలలో తనిఖీలు నిర్వహించినట్లు ఎక్సైజ్ సీఐ పోతిరెడ్డి తెలిపారు. నాటుసారా తయారీ, సరఫరాను నివారించేందుకు, ఇతర రాష్ట్రాల నుంచే తెచ్చే మద్యంను అడ్డుకునేందుకు వాహనాలను తనిఖీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ అధికారులు విజయ్ కుమార్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాపారంలో మొదటి స్థానం

కామారెడ్డి అర్బన్: ఎల్ఐసీ బ్రాంచిలో శుక్రవారం నేషనల్ ఇన్సూరెన్స్ డే సందర్భంగా అధికారులు, సిబ్బంది విజయోత్సవం నిర్వహించారు. ఇన్సూరెన్స్ డే రోజున వరుసగా మూడేళ్లుగా కామారెడ్డి శాఖ దేశంలోనే అత్యధిక వ్యాపారం చేసి ముందంజలో ఉందని ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. విజయోత్సవంలో బ్రాంచి మేనేజర్లు తులసీరాం, రామచంద్రం, ఏబీఎం హిమన్షు చౌహన్, నాయకులు శ్రీనివాస్, శ్రీధర్, వెంకటేశం, సంపత్, అనిల్‌కుమార్, నయిముద్దీన్, అమర్‌నాథ్, వంశీకృష్ణ, వివేక్ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.

జాతర ఏర్పాట్ల పరిశీలన



తాడ్వాయి: మండలంలోని సంతాయిపేట్ భీమేశ్వరాలయం వద్ద శనివారం జాతర సందర్భంగా ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాస్ శుక్రవారం ఏర్పాట్లను పరిశీలించారు. మాఘం అమావాస్య సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతారని అంచనా వేశారు. వాగులో స్నానాలు చేసే సమయంలో భక్తులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట సీఐ రామన్, ఎస్సై ఆంజనేయులు, ఆలయ కమిటీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, పూజారి రాజేశ్వర్‌రావు, గ్రామ పెద్దలు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి



మద్నూర్: బీసీలకు రిజర్వేషన్లు 27 నుంచి 52 శాతానికి పెంచాలని బీఎస్పీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ప్రారంభించినట్లు ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బట్టింకి బాల్‌రాజ్ పేర్కొన్నారు. మండలంలోని గోజేగావ్‌లో శుక్రవారం బూత్ కమిటి వేసినట్లుగా తెలిపారు. కార్యక్రమంలో బీఎస్పీ జిల్లా కోశాధికారి హరిలాల్ నాయక్, అసెంబ్లీ ఇంచార్జిలు ప్రజ్ఞకుమార్, మల్లుపటేల్, నాయకులు ఇబ్బత్‌వార్ తుకారం రోహిదాస్ పాల్గొన్నారు.

కనీస వేతనాలు ఇవ్వాలి




కామారెడ్డి టౌన్: కేజీబీవీల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బందికి కనీస వేతనం అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో శుక్రవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా చేపట్టారు. ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. అనంతరం కార్యాలయ ఏవోకు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు వెంకన్న, బాలరాజు, సురేష్, అనిల్, కేజీబీవీ సిబ్బంది సుస్మిత, స్వరూప, మమత సునీత, సబిత, ఫర్జానా, కన్యాకుమారి, శోభ, సుమలత, మణెమ్మ, కల్యాణి, అనూష, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

హుండీ లెక్కింపు

మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయ హుండీని శుక్రవారం ఆలయ కమిటీ చైర్మెన్ నర్సింలుగౌడ్ ఆధ్వర్యంలో లెక్కించారు. రూ. 3.14 లక్షలకు పైగా ఆదాయం వచ్చినట్లు తెలిపారు. కొందరు భక్తులు బంగారు, వెండి ఆభరణాలు హుండీ వేసినట్లు పేర్కొన్నారు.

రాకపోకలకు అంతరాయం



పెద్దకొడప్‌గల్: మండల కేంద్రం నుంచి పోచారం గ్రామనికి వేళ్లే దారిలో వర్షాలకు బ్రిడ్జి కూలిపోయింది. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వాటి స్థానంలో కొత్తగా బ్రిడ్జి నిర్మించాలని ప్రజాప్రతినిధులకు కోరుతున్నా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

పంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్

- ప్రైవేట్ పనులకు కొందరు సర్పంచ్‌ల ట్రాక్టర్ల వినియోగం
- నిఘా కోసం ట్రాకింగ్



జీపీఎస్ కోసం తీసుకొచ్చిన ట్రాక్టర్లు



ట్రాక్టర్‌కు జీపీఎస్ సౌకర్యం కల్పిస్తున్న సిబ్బంది

నిజాంసాగర్(జుక్కల్): పల్లె ప్రగతి కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలకు సంబంధించిన ట్రాక్టర్లకు జీపీఎస్‌ను ఏర్పాటు చేస్తున్నారు. పంచాయతీల్లో ఉన్న ట్రాక్టర్లకు ప్రత్యేకంగా బార్‌కోడ్ వేసి జీపీఎస్ యంత్రాన్ని అమరుస్తున్నారు. జిల్లాలో కొంతమంది సర్పంచ్‌లు పంచాయతీకి సంబంధించిన ట్రాక్టర్లను ప్రైవేట్ పనులకు వినియోగిస్తున్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. గ్రామ కార్యదర్శులు సైతం ఏమీ మాట్లాడలేని పరిస్థితి నెలకొంది. దీంతో పల్లె ప్రగతి పనుల నిర్వహణ, పంచాయతీ ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్ల వినియోగంపై కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేక దృష్టి సారించారు. పరిశుభ్రత, పారిశుధ్యం పనులు, తడి, పొడి చెత్త సేకరణకు ప్రభుత్వం ట్రాక్టర్లను ఇదివరకే సరఫరా చేశారు. అదేవిధంగా పల్లె ప్రకృతి వనాలు, హరితహారం కార్యక్రమం అమల్లో భాగంగా నీటి సరఫరా కోసం ట్యాంకర్లను వినియోగిస్తున్నారు. పల్లె ప్రగతి పనులకు ట్రాక్టర్లను వినియోగించకుండానే డీజిల్ బిల్లులు, డ్రైవర్ల వేతనాల కోసం బిల్లులు పెడుతున్నట్లు సమాచారం. దీంతో పంచాయతీలకు కేటాయించిన ట్రాక్టర్ల నిర్వహణపై అధికారులు పర్యవేక్షణ లేకుండా పోయింది. ట్రాక్టర్లకు జీపీఎస్ సిస్టమ్ ఏర్పాటు చేయడం వల్ల ఇక నుంచి వాటి నిర్వహణపై ఎప్పటి కప్పుడు మండల, జిల్లా స్థాయి అధికారులు పర్యవేక్షించే అవకాశం ఉంటుందని అధికారులు వెల్లడించారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



ఎల్లారెడ్డిలో దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీజేవైఎం నాయకులు



సదాశివనగర్‌లో..

ఎల్లారెడ్డి: పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పట్టణంలో అంబేడ్కర్ చౌరస్తా వద్ద బీజేవైఎం నాయకులు ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నరేష్, సాయికిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్: పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని బీజేవైఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సదాశివనగర్‌లో రాస్తారోకో చేసి అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో బీజేవైఎం మండల ఉపాధ్యక్షుడు వెంకటేష్, ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, నాయకులు జీవన్‌రావు, మోహన్, జైపాల్‌రెడ్డి, రంజిత్‌రావు, రఘునాథ్, హరీష్, గంగాధర్‌రావు పాల్గొన్నారు.

లింగంపేట: రాష్ట్రంలో 18 లక్షలకు పైగా విద్యార్థులకు సంబంధించి బకాయిపడ్డ స్కాలర్‌షిప్, ఫీజు రీఎంబర్స్‌మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని బీజేవైఎం ఆధ్వర్యంలో లింగంపేటలో ఆందోళన చేసి అనంతరం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దత్తురాం, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మురళి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు బొల్లారం సాయన్న, బీజేవైఎం మండల అధ్యక్షుడు దాసరి అనిల్, పట్టణ అధ్యక్షుడు నవీన్, జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి మార్గం రజినీకాంత్, ఆకుల విష్ణువర్ధన్, సురేష్, ప్రశాంత్, రాజేష్ గౌడ్, ప్రసాద్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్: విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్‌షిప్, ఫీజు రియంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బీజేవైఎం ఆధ్వర్యంలో శుక్రవారం కామారెడ్డిలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మను దహనం చేసారు. బీజేవైఎం రాష్ట్ర నాయకుడు నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా మారిందన్నారు. కార్యక్రమంలో బీజేవైఎం నాయకులు రాజేష్, నవీన్, భరత్, రాజశేఖర్, సాయి, అరుణ్, ప్రవీణ్ శేఖర్, గిరి, రాజగోపాల్, శ్రీకాంత్ పాల్గొన్నారు.



లింగంపేటలో..



కామారెడ్డిలో..

అర్హులందరికీ కంటి అద్దాలు



తాడ్వాయి కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్



ఎల్లారెడ్డిలో అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్..



ఎల్లారెడ్డిలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్..

తాడ్వాయి: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం సందర్భంగా అర్హులందరికీ కంటి అద్దాలు పంపిణీ చేయనున్నట్లు కలెక్టర్ జితేష్ వి పాటిల్ వెల్లడించారు. శుక్రవారం ఆయన తాడ్వాయిలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ వంద రోజుల పాటు ఈ కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. కంటి చూపుతో బాధపడుతున్న వారందరూ పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఆయన వెంట అడిషనల్ కలెక్టర్ వెంకటేష్‌దోత్రే, తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవోరాజీవీర్ తదితరులు ఉన్నారు.

లింగంపేట: కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో వంద శాతం అంధత్వ నివారణ జరిగేలా చూడాలని డీఎంహెచ్‌వో శోభారాణి సిబ్బందికి సూచించారు. లింగంపేటలో ఏర్పాటు చేసిన కేంద్రాన్ని ఆమె తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ తీవ్ర సమస్యలు ఉంటే ఆపరేషన్లు చేయిస్తామన్నారు. ఆమె వెంట డాక్టర్ హిమబిందు, సీహెచ్‌వో రమేశ్, యాదగిరి, ప్రదీప్ తదితరులు ఉన్నారు.

కల్యాణలక్ష్మితో ఆర్థిక భరోసా



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేందర్

గాంధారి: కల్యాణలక్ష్మి పథకంతో ఆడపిల్లల తల్లిదండ్రులకు ఆర్థికంగా ఆసరా లభిస్తోందని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలో ఓ ఫంక్షన్ హాలులో లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, శాదీముబారక్ చెక్కులతో పాటు సొంత డబ్బుతో కొనుగోలు చేసిన చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ రాధాబలరామ్ నాయక్, జెడ్పీటీసీ శంకర్ నాయక్, సర్పంచ్ సంజీవు, సింగిల్ విండో చైర్మన్ సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ సత్యంరావు, తహసీల్దార్ గోవర్ధన్, ఎంపీడీవో సతీష్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

పెద్దకొడప్‌గల్: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెడ్ కానిస్టేబుల్ సంతోష్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని బేగంపూర్ చౌరస్తాలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. సైబర్ మోసాలకు గురైతే 1039 నంబర్‌కి ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకట్, సాయి శివ పాల్గొన్నారు.



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

భవన నిర్మాణానికి భూమి పూజ



కామారెడ్డి రూరల్: మండలంలోని క్యాసంపల్లిలో గ్రామ సంఘం భవన నిర్మాణానికి శుక్రవారం ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు, వైస్ ఎంపీపీ ఉరుదొండ నరేష్‌లు భూమి పూజ చేశారు. భవ నిర్మాణానికి ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్ రూ.5 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ సందిరి మంజుల, ఉపసర్పంచ్ బాలకిషన్‌గౌడ్, ఎంపీటీసీ కోరంద భాగ్యలక్ష్మీ, ఏపీఎం శ్రీనివాస్, సీసీ స్వరూప, వీవోఏలు బాల్‌రాజు, నిర్మల, గ్రామ అధ్యక్షురాలు రేవతి, శ్యామల, శ్రీను నాయక్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

గౌడ కులస్తులు అన్నిరంగాల్లో రాణించాలి



నిజాంసాగర్(జుక్కల్): విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయంగా గౌడ కులస్తులు రాణించాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ ఎదురు గట్ల సంపత్‌గౌడ్ కోరారు. శుక్రవారం జుక్కల్‌లో జిల్లా గౌడ సంఘం ఆధ్వర్యంలో నియోజకవర్గస్థాయి గౌడ సంఘం సమావేశం నిర్వహించారు. గౌడ కులస్థులు ఐకమత్యంగా ఉండి సంఘం అభి వృద్ధికి కృషి చేయాలని సూచించారు. సమావేశంలో కామారెడ్డి, మద్నూర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మ న్లు గోపి గౌడ్, సాయా గౌడ్, నాయకులు బట్టుపల్లి నరేష్ గౌడ్, నాగరాజ్‌గౌడ్, బాస్కర్‌గౌడ్, శంకర్‌గౌడ్, రవీందర్‌గౌడ్, రామస్వామిగౌడ్, రమేష్‌గౌడ్, బాల్ రాజ్ గౌడ్ పాల్గొన్నారు.

రైతులు సాంకేతికంగా ఎదగాలి



రాజంపేటలో డ్రోన్‌ను పరిశీలిస్తున్న ఎంపీపీ



పిట్లంలో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

రాజంపేట: రైతులు వ్యవసాయ విధానంలో నూతన సాంకేతిక వైపు అడుగులు వేయాలని ఎంపీపీ లింగాల స్వరూప అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో డ్రోన్ ద్వారా పంటలకు మందు స్ప్రే చేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. రైతులు పంట పొలాలకు మందు పిచికారి చేసేందుకు ఎకరానికి రూ. 600 చెల్లించి డ్రోన్‌ను వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మోహన్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నల్లవెల్లి అశోక్, ఏడీ అపర్ణ, మండల సమక్య కోశాధికారి లక్ష్మి, ఉపాధ్యక్షులు దేవవ్వ, ఏపీఎం సాయిలు, సీసీలు శ్రీనివాస్, భాగయ్య, రమేష్, స్వామి పాల్గొన్నారు.

చిరుధాన్యాలు సాగు చేయాలి

పిట్లం: వరితో పాటు చిరుధాన్యాలను సాగు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారిణి భాగ్యలక్ష్మి రైతులకు సూచించారు. రైతులతో కలిసి ఆమె శుక్రవారం పిట్లంలో చిరుధాన్యాల ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 2023ను అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మురళీ, రేవంత్, ఏడీఏలు నూతన్ కుమార్, వింసెట్ వినయ్, మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, జెడ్పీటీసీ అరికెల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తడి పొడి విధానాన్ని పాటించాలి

సదాశివనగర్: వరి సాగులో తడి పొడి విధానాన్ని పాటించాలని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పుర్యానాయక్ తండాలో రైతులకు అవగాహన కల్పించారు. సమావేశంలో సర్పంచ్ గేని బాయిబలరాం నాయక్, ఏఈవో శిరీష, సొసైటీ వైస్ చైర్మన్ పీర్ సింగ్, ఎంపీటీసీ సంగ్యసవిత, రైతు సమన్వయ కమిటీ సభ్యులు బబ్యా నాయక్, రిలయన్స్ ఫౌండేషన్ ప్రతినిధి సతీష్ పాల్గొన్నారు.

పురుగు నివారణకు చర్యలు

రామారెడ్డి: వరి పంటకు ఆశించిన మొగి పురుగు, ఉల్లికోడు నివారణ సమగ్ర యాజమాన్య పద్ధతులను అనుసరించాలని ఏవో హరీష్‌కుమార్ రైతులకు సూచించారు. కన్నాపూర్ గ్రామంలో మొగి పురుగు సోకిన వరి పంటను ఆయన పరిశీలించారు. అధికారుల సూచన మేరకు ఎరువులు వాడాలని సూచించారు. కార్యక్రమంలో కన్నాపూర్ సర్పంచ్ రాజనర్స్, ఉపసర్పంచ్ అంజల్‌రెడ్డి పాల్గొన్నారు.

బిచ్కుంద: మండలంలోని దడ్గి, బిచ్కుంద గ్రామాల్లో సాగు చేసిన శనగ, కంది, కుసుమ పంటలను ఏవో పోచయ్య శుక్రవారం పరిశీలించారు. వాతావరణ మార్పుల వల్ల శనగ పంట ఎర్రబడి ఎండి పోకుండా వాటి నివారణకు కాపర్‌ఆక్సి క్లోరిడ్ ఎకరానికి 500 గ్రాములు స్ప్రే చేయాలని సూచించారు.

గాంధారి: వరి సాగు చేసిన రైతులు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఏవో నరేష్, ఏఈవో రాజశేఖర్‌రెడ్డి సూచించారు. మండలంలోని బ్రాహ్మణ్‌పల్లిలో వరి పంటను పరిశీలించి ఉల్లికోడు, కాండం తొలిచే పురుగు ఆశించే అవకాశం ఉందని పేర్కొన్నారు. అనంతరం గుర్జాల్ రైతు వేదిక భవనంలో క్లస్టర్ పరిదిలోని రైతులతో సమావేశం పురుగు నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి అవగాహన కల్పించారు. వ్యవసాయ సిబ్బంది సూచనలు పాటించాలని పేర్కొన్నారు.

ఆధ్యాత్మికం

■ **సరస్వతి ఆలయంలో హోమం**



బాన్సువాడ టౌన్: బాన్సువాడలో సరస్వతి దేవి మండల పూజ మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవిని నూతనవస్త్రాలతో అలంకరించిన అనంతరం గణపతి పూజ, సుప్రభాత సేవ, అఖండ దీపారాదణ, పంచామృతాభిషేకం, చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. చేర్యాల నరసింహమూర్తి స్వామిజీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ ధర్మకర్త శంభూరెడ్డి ఆలయాన్ని సందర్శించి పూజలు చేశారు.

■ **రంగనాథ ఆలయాన్ని సందర్శించిన దేవనాథ జీయర్‌స్వామి**



కామారెడ్డి అర్బన్: కామారెడ్డిలోని శ్రీగోదాదేవి రంగనాథస్వామి ఆలయాన్ని శ్రీత్రిదండి దేవనాథ జీయర్‌స్వామి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జీయర్‌స్వామికి ఆలయ కమిటీ తరపున జ్ఞాపికను అందజేసి సత్కరించారు. కార్యక్రమంలో చాత్తాద శ్రీవైష్ణవ సంఘం గౌరవ అధ్యక్షుడు నల్లవెల్లి అశోక్, అధ్యక్షుడు గుమ్మల రవి, ప్రతినిధులు నరేందర్, రాంమోహన్, రమణాచారి, శ్రీనివాస్, రాఘవేందర్, శ్రీరాం ప్రసాద్, వివేకానంద, అర్చకులు రంగాచారి తదితరులు పాల్గొన్నారు.

■ **పల్లకీ సేవ**



తాడ్వాయి: మండల కేంద్రంలోని శబరి మాత ఆశ్రమంలో గురువారం రాత్రి పల్లకీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శబరి మాత ప్రతిమ, దివ్య సమాధిని అలంకరించి పూజలు చేశారు.

■ **ఘనంగా మాస శివరాత్రి**

దోమకొండ: మండల కేంద్రంలోని మార్కండేయ, శివరాంమందిర్ ఆలయాల్లో శుక్రవారం మాస శివరాత్రి ఘనంగా నిర్వహించారు. శివలింగానికి ప్రత్యేకంగా అభిషేకాలు నిర్వహించారు. ఆలయకమిటీ ప్రతినిధులు ఐరేని నర్సయ్య,గణేష్, అబ్రబోయిన రాజు, సిద్ధరాములు, చెన్నం రవి, మ్యాక నాగరాజు, శంకర్, లింగం పాల్గొన్నారు.

కార్యవర్గం ఎన్నిక

■ **బీసీ యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక**



రాజంపేట: బీసీ మండల యువజన సంఘం కార్యవర్గాన్ని జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు రాజీవ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నరేష్, ప్రధాన కార్యదర్శిగా నరేందర్, ఉపాధ్యక్షుడిగా పిట్ల శ్రీనివాస్, కార్యదర్శులుగా గుర్రాల రాము, బొరుగుల శ్రీనివాస్ లు ఎన్నికయ్యారు.

■ **కిరాణ వర్తక సంఘం..**

రాజంపేట: మండల కేంద్రంలో కిరాణ వర్తక సంఘ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ములుగు చంద్రమౌళి, ఉపాధ్యక్షులుగా వి.ఎస్. ప్రవీణ్, కార్యదర్శిగా బంధం అనిల్, కోశాధికారిగా బంధం క్రిష్ణమూర్తి, కార్యనిర్వాహక సభ్యులుగా బంధం పద్మారావ్, నాయిని శ్రీను ఎన్నికయ్యారు.

■ **డోంగ్లీ మండల వీఆర్ఏ..**



మద్నూర్: డోంగ్లీ మండల వీఆర్ఏల కార్యవర్గాన్ని శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా హైమద్, ప్రధాన కార్యదర్శిగా అశోక్, ఉపాధ్యక్షులుగా ప్రకాశ్, కోశాధికారిగా మొగులాజీ, సభ్యులుగా సంజీవ్, హైమద్‌పాషా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జిల్లా వీఆర్ఏ జేఏసీ చైర్మెన్ మెట్టు రవీందర్, జిల్లా కో కన్వీనర్ కాశీరామ్, డివిజన్ నాయకులు సాదుల ప్రవీణ్, కాశీరాం, రాములు పాల్గొన్నారు.

సంక్షిప్తం

నేడు 4 గంటలు విద్యుత్ సరఫరా నిలిపివేత

భిక్కనూరు: మండల కేంద్రంలో శనివారం మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం ఆరు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో సౌత్ ఏఈ సంకీర్తు తెలిపారు. 33 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్న కారణంగా సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు.

వ్యాయామం తప్పనిసరి

పిట్లం: మండల కేంద్రంలోని భవిత సెంటర్‌లో మండల విద్యాధికారి దేవిసింగ్ ఆధ్వర్యంలో శుక్రవారం దివ్యాంగ విద్యార్థుల కోసం ఫిజియోథెరపి క్యాంప్ నిర్వహించారు. రోజూ వ్యాయామం చేస్తే ఫలితం ఉంటుందని తెలిపారు.

రుణాల కోసం నేడు ఇంటర్వ్యూలు

బిచ్కుంద: మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఆనంద్ తెలిపారు. 385 మంది రుణాలకోసం దరఖాస్తు చేసుకున్నట్లు వెల్లడించారు.

గాంధారిలో 23న..

గాంధారి: మైనారిటీ కార్పొరేషన్ ద్వారా రుణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి 23న ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో సతీష్ తెలిపారు.

మాట్లాడకుండా అడ్డుకోవడం సరికాదు

కామారెడ్డి టౌన్: కౌన్సిల్ సమావేశంలో తమను మాట్లాడకుండా బీఆర్ఎస్ కౌన్సిలర్లు అడ్డుకుంటున్నారని బీజేపీ కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ మాస్టర్‌ప్లాన్ విషయంలో నిర్లక్ష్యం వహించిన మున్సిపల్ కమిషనర్ దేవేందర్, టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

క్రీడా ప్రాంగణాలు పూర్తి చేయాలి

ఎల్లారెడ్డిరూరల్: క్రీడా ప్రాంగణాలను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీడీవో నారాయణ, ఎంపీవో ప్రకాష్ పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అదేవిధంగా నర్సరీలలో మొక్కలు పెరిగేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

మాచారెడ్డి: మండలంలోని ఎల్లంపేటలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. సిరికొండ మండల కేంద్రానికి చెందిన టీం మొదటి బహుమతి, మాచారెడ్డికి చెందిన టీం ద్వితీయ బహుమతి కైవసం చేసుకుంది.

కేసు నమోదు

బాన్సువాడ టౌన్: బాన్సువాడ ఏరియా ఆస్పత్రి ఎదుట రాస్తారోకో చేసిన పలువురిపై కేసు నమోదు చేసినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. అనుమతులు లేకుండా రాస్తారోకో చేస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

నర్సరీలు సిద్ధం చేయాలి

లింగంపేట/పిట్లం/నాగిరెడ్డిపేట/బిచ్కుంద/కామారెడ్డి రూరల్: మొక్కలు పెంచేందుకు నర్సరీలు సిద్ధం చేయాలని లింగంపేట ఎంపీడీవో మల్లికార్జున్‌రెడ్డి కార్యదర్శులకు సూచించారు. నాటిన మొక్కలను సంరక్షించాలని పిట్లం ఎంపీడీవో వేంకటేశ్వర్లు, బిచ్కుంద ఎంపీవో మహబూబ్, అవెన్యూ ప్లాంటేషన్ మొక్కలకు క్రమం తప్పకుండా నీరు పోయాలని నాగిరెడ్డిపేట ఎంపీవో శ్రీనివాస్ సిబ్బందికి సూచించారు. ప్రతి ఒక్కరూ మొక్కలను సంరక్షించాలని కామారెడ్డి ఎంపీపీ పిప్పిరి ఆంజనేయులు పేర్కొన్నారు.